**Farmers Training and Awareness Programme on Millets (Pre- sowing : Rabi 2018) organized on 2nd September, 2018 at Jaidhupally village of Vikarabad in the project entitled " Promotion of Millets Technology and Entrepreneurial Skills among farmers /youth of Vikarabad district in Telangana"**

# రైతులు చిరుధాన్యాలను పండించి అధిక దిగుబడి పొందాలి



కార్యక్రమంలో పాల్గొన్న చిరుధాన్యాల పరిశోధన సంస్థ ప్రధాన శాత్రవేతలు, రైతులు

వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ః ధారూర్ మండలం వికారాబాద్ జిల్లా జైదుపల్లి గ్రామంలో ఆదివారం చిరుధాన్యాల రబీ సాగుపై అవగాహన సదస్సు ఎన్ఎబిఎఆర్ఓ వారి ఆర్థిక సహాయంతో నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా భారతీయ చిరుధ్యాన్యాల పరిశోధన సంస్థ ప్రధాన శాస్త్రవేత్త డా. బి. సుబ్బారాయుడు మాట్లాడుతూ ఈ ప్రాంతంలో చిరుధాన్యాలను సాగుచేసేవారు మారుతున్న వాతావరణ పరిస్థితులను మరియు సాగు చేసిన పంటల దిగుబడి మరియు ప్రతికూల వాతావరణ, వర్షాభావ పరిస్థితులను బట్టి రైతు సోదరులు ప్రస్తుతం ఈ ప్రాంతంలో పత్తి, కంది, చెరుకు మొదలగు పంటలను పండిస్తున్నారని, చిరుధాన్యాల సాగును తక్కువ నీటి ఖర్చుతో తేలిక పాటి నెలల్లో సాగు చేయవచ్చన్నారు. మారుతున్న పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని మన ఆరోగ్యాన్ని కాపాడుకొనుటకు మధుమేహము, ఊబకాయం మొదలగు వ్యాధులను నివారించుటకు రైతుల దిగుబడిని మరియు ఉద్యోగ నైపుణ్యతను అభివృద్ధి చేయుటకు జాతీయ వ్యవసాయ గ్రామీణాభివృద్ధి బ్యాంక్ ఆర్థిక సహాయంతో ఈ ప్రాంతంలో చిరుధాన్యాల సాగును మరియు ఉద్యోగాల నైపుణ్యతను అభివృద్ధి చేయుటకు పథకము మా సంస్థ భారతీయ చిరుదాన్యాల పరిశోధనా సంస్థ రాజేంద్రనగర్ హైదరాబాద్ అనేక రకాలైన సంక్షేమ కార్యక్రమాలను రైతుల కొరకు చేపట్టినాము అని తెలిపారు. ముఖ్యంగా చిరుధాన్యాలు జోన్నలు, సజ్జలు, కొర్రలు మొదలగు పంటలను సాగుపై రైతు సోదరులకు సరైన సమయంలో మేలైన సంకరజాతి మరియు అధిక దిగుబడిని ఉత్పాదకతను ఉత్పత్తి ఇచ్చే విత్తనాలను ఈ ప్రాంతంలో పంపిణీ కార్యక్రమాలు ఎన్ఎబిఎఆర్డి వారి సహకారంతో ఖరీఫ్ సీజన్‌లో చేపట్టినాము అని తెలిపారు. చిరు ధాన్యాలను పండించి రైతులు అధిక దిగుబడి పొందాలని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో చిరుధాన్యాల పరిశోధన సంస్థ శాస్త్రవేత్తలు మరియు తదితరులు పాల్గొన్నారు.

సూర్య రంగారెడ్డి Mon, 03 September 2018
epaper.suryaa.com/c/31835049

# చిరుధాన్యాల సాగుపై అవగాహన

ధారూరు: ధారూరు మండలంలోని జైదుపల్లి గ్రామ ఉన్నత పాఠశాల ఆవరణలో వ్యవసాయ శాస్త్రవేత్తలు యువతకు, రైతులకు చిరుధాన్యాలపై ఆదివారం అవగాహన కల్పించారు. భారతీయ చిరు ధాన్యాల పరిశోధన సంస్థ, కృషి అనుసం ధాన్ సంస్థ(రాజేంద్రనగర్) ప్రధాన శాస్త్రవేత్తలు పాల్గొని చిరు ధాన్యాల సాగులో మెలకువలు, మార్కెట్ విధానం, విక్రయిస్తే వచ్చే లాభాలపై విపులంగా వివరించారు. చిరు ధాన్యాల సాగుతో రైతులకు దిగుబడి అధికంగా రావడంతో లాభాలు కూడ అధికంగా వస్తాయని వారు పేర్కొన్నారు. చిరుధాన్యాలు తీసుకుంటే రక్తపోటు నివారణ అవుతుందని, మధు మేహాన్ని, ఉబకాయం తదితర రోగాలను అరికడుతుందన్నారు. తక్కువ పెట్టుబడితో చిరుధాన్యాలైన కొర్రలు, సామలు, సజ్జలు, రాగులు, పచ్చజొన్నలు తదితర పంటలను పండించేదుకు రైతులు, యువత ముందుకు రావాలని వారు పిలుపునిచ్చారు. రోటరీక్లబ్, గ్రామీణ్‌మాల్ ఫౌండేషన్ వారి సహకారంతో రైతులు, యువతతో చిరుధాన్యలను సాగు చేయించి తగిన తోడ్పాటు అందిస్తున్నాయని వారు వివరించారు. సమావేశంలో వ్యవసాయ



**అవగాహన కల్పిస్తున్న ప్రాజెక్టు లీడర్ ప్రిన్సిపాల్ సైంటిస్ట్ సుబ్బారాయుడు**

శాస్త్రవేత్తలు డాక్టర్ బి. సుబ్బారాయుడు, డాక్టర్ శశిధర్‌రెడ్డి, డాక్టర్ స్వర్ణ, డాక్టర్ దీపికలు, గ్రామీణ్ మాల్ ఫౌండేషన్ రోటరీక్లబ్, వ్యవసాయశాఖ ప్రతినిధులు అనిల్, వీరశెట్టి పాల్గొన్నారు.

సాక్షి SAKSHI TELUGU DAILY Mon, 03 September 2018
epaper.sakshi.com/c/31831658

# రైతులకు అవగాహన సదస్సు

**ధారూరు:** చిరుధాన్యాల సాగుపై సాంకేతిక పరిజ్ఞానం, ఉద్యోగ నైపుణ్యత అభివృద్ధి కోసం రైతులు, యువతకు సదస్సు నిర్వహిస్తున్నట్లు భారతీయ చిరు ధాన్యాల పరిశోధన సంస్థ ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ బి.సుబ్బారాయుడు అన్నారు. ఆదివారం జైదుపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బహుళ సంస్థలతో రైతులకు చిరుధాన్యాల సాగుపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో చిరు ధాన్యాల రైతులు మారుతున్న వాతావరణాన్ని బట్టి సాగు చేయాలన్నారు. చిరు ధాన్యాలను తక్కువ నీటి లభ్యత, తక్కువ ఖర్చుతో తేలికపాటి నేలల్లో సాగు చేయొచ్చన్నారు. చిరుధాన్యాలతో మధుమేహం, రక్తపోటు, ఊబకాయం తదితర వ్యాధులను నివారించవచ్చన్నారు. ఈ ప్రాంతంలో చిరు ధాన్యాల సాగును ఉద్యోగ నైపుణ్యంగా అభివృద్ధి చేసేందుకు ప్రయత్నిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సీహెచ్ శశిధర్‌రెడ్డి, శాస్త్రవేత్తలు డాక్టర్ స్వర్ణ, డాక్టర్ దీపిక, జి.అనిల్‌కుమార్, బి.వీరాశెట్టి, వికారాబాద్ ఎంపీడీవో సత్తయ్య, తుకారం, అనంతయ్య, నర్సింహారెడ్డి, గ్రామస్తులు, రైతులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ సుబ్బారాయుడు

# సంప్రదాయ పంటలతోనే సంపూర్ణ ఆరోగ్యం



రైతులతో సంస్థ ప్రతినిధులు

**ధారూర్:** అంతరించి పోతున్న సంప్రదాయ పంటలను సాగు చేసి వాటిని వినియోగించడం వలన సంపూర్ణ ఆరోగ్యం చేకూరుతుందని భారతీయ చిరుధాన్యాల పరిశోధన సంస్థ రాజేంద్రనగర్ ప్రిన్సిపల్ సైంటిస్ట్ సుబ్బారాయుడు అన్నారు. ఆదివారం మండల పరిధిలోని జైదుపల్లి గ్రామంలో రబీలో చిరుధాన్యాల సాగుపై సాంకేతిక పరిజ్ఞానం, ఉద్యోగ నైపుణ్యం పెంపొందించుకునేందుకు యువతకు, రైతులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాణిజ్య పంటలపై మక్కువతో రైతులు సంప్రదాయ పంటలను మరిచి పోతున్నారు. దీంతో వారి ఆరోగ్యంపై ప్రభావంపడే అవకాశం ఉందన్నారు. కనుమరుగవుతున్న సంప్రదాయ పంటలను పండించేలా రైతులకు అవగాహన కల్పిస్తున్నామన్నారు. జాతీయ వ్యవసాయ గ్రామీణాభివృద్ధి బ్యాంకు ఆర్థిక సహకారంతో సీజన్‌కుగాను జొన్న, రాగులు, కొర్రలు అందజేయనున్నట్లు తెలిపారు. చిరు ధాన్యాలలో ఎక్కువగా పోషక విలువలు ఉంటాయని, వాటిని ఎక్కువగా తీసుకోవడం వలన ఆరోగ్యంగా ఉండవచ్చన్నారు. రైతులు పండించిన చిరుధాన్యాలను నేరుగా అమ్మడం వలన తక్కువ ధర వస్తుందని అన్నారు. వాటిని పిండిగా మార్చి అమ్మడం వలన అధిక ఆదాయం రావడమేగాక నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశం లభిస్తుందన్నారు. గ్రామీణ్‌మాల్, రోటరీక్లబ్ సహకారంతో ఇక్కడ చిరుధాన్యాలను పండించే ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. కార్యక్రమంలో శాస్త్రవేత్తలు సీవీ సమీర్‌కుమార్, ఆర్.సుధాకర్, ఎం.మాధవి, సి.హెచ్. శశిధర్‌రెడ్డి, కె.కవిత, వికారాబాద్ మండల అభివృద్ధి అధికారి సత్తయ్య, గ్రామస్తులు అనంతయ్య, తుకారాం, రైతులు తదితరులు పాల్గొన్నారు.

నవ తెలంగాణ వికారాబాద్
Mon, 03 September 2018
www.readwhere.com/read/c/31834065

## మానవుల ఆరోగ్యానికి చిరుధాన్యాల ఆవశ్యకత

- ఐఐఎంఆర్ ప్రిన్సిపల్ సైంటిస్టు సుబ్బారాయుడు
- చిరుధాన్యాల సాగుపై రైతులకు అవగాహన

4లో...



అనుదినం... జనస్వరం
రంగారెడ్డి-వికారాబాద్
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
12 పేజీలు
సోమవారం 03 సెప్టెంబర్ 2018
నవతెలంగాణ Mon, 03 September 2018
epaper.navatelangana.com/c/31838503

# చిరుధాన్యాలపై అవగాహన సదస్సు




అవగాహన కల్పిస్తున్న వ్యవసాయ శాస్త్రవేత్తలు

వికారాబాద్‌టౌన్, సెప్టెంబర్ 2 (ప్రభన్యూస్): ట్రమాకోడర్మ్‌తో విత్తనశుద్ధి చేశాకే విత్తనాలు నాటుకోవాలని డా.సుబ్బరాయుడు సూచించారు. ఆదివారం మండలపరిధిలోని జైదుపల్లి గ్రామంలో పాఠశాలలో నాబార్డ్ ఆధ్వర్యంలో రైతులకు అవగాహన సభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిరు ధాన్యాల సాగుకై సాంకేతిక పరిజ్ఞానాన్ని మరియు ఉద్యోగ నైపుణ్యతను అభివృద్ధి చేసేందుకు రైతు యువత చిరుధాన్యాలను ఏ విధంగా సాగు చేయాలని మారుతున్న వాతావరణ పరిస్థితులను బట్టి పంట సాగు చేసుకోవాలని అన్నారు. పత్తి,కంది, చెరుకు మొదలగు పంటలను ఒక కిలో వరి ధాన్యాన్ని ఉత్పత్తి చేసేందుకు రూ.5 వే లకేజీ నీటి అవసరం ఉంటుందని అన్నారు. తక్కువ ఖర్చులో తేలిక పాటి నెలలో సాగు చేసి అధికా లాభాలు పొందవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో డా.పివి.సమీర్, డా.సుధాకర్, శశిధర్‌రెడ్డి, కవిత, సంధ్య, కరుణాకర్‌రెడ్డి, నర్సిములు, సుజాత, అనంతయ్య, స్వర్ణలత, తుకారం, వివిధ గ్రామాల రైతులు తదితరులు పాల్గొన్నారు.


ఆంధ్రప్రభ Mon, 03 September 2018
epaper.prabhanews.com/c/31834944


# చిరుధాన్యాల సాగుపై అవగాహన సదస్సు



అవగాహన సదస్సులో మాట్లాడుతున్న శాస్త్రవేత్తలు

**ధారూరు** : మండల పరిధిలోని జైదుపల్లి గ్రామంలో ఆదివారం చిరుధాన్యాల సాగుపై రైతులకు వ్యవసాయ శాస్త్రవేత్తలు అవగాహన కల్పించారు. గ్రామంలో ఏర్పాటు చేసిన సమావేశంలో భారతీయ చిరుధాన్యాల పరిశోధన సంస్థ, కృషి అనుసంధాన్ సంస్థ రాజేంద్రనగర్ ప్రధాన శాస్త్రవేత్తలు పాల్గొని రైతుకు చిరుధాన్యాల సాగులో మెలకువలు, లాభాలపై వివరించారు. తక్కువ పెట్టుబడితో రాగులు, సజ్జలు, కొర్రలు, సామలు, జొన్న పంటలను పండించేందుకు రైతులు ముందుకు రావాలని సూచించారు. మారుతున్న కాలానికి అనుగుణంగా చిరుధాన్యాల డిమాండ్ పెరిగి ధర బాగా పలుకుతున్నాయని వివరించారు. చిరు దాన్యాలు రక్తపోటును, మధుమేహాన్ని, ఊబకాయం తదితర రోగాలను అరికడతాయని చెప్పారు. గ్రామీణ మాల్ ఫౌండేషన్, రోటరీ క్లబ్ వారి సహకారంతో ఈ ప్రాంతంలో రైతులతో చిరుధాన్యాల పంటలను సాగు చేయించి తోడ్పడుతున్నామని చెప్పారు. సమావేశంలో వ్యవసాయ శాస్త్రవేత్తలు డాక్టర్ బి.సుబ్బారాయుడు, డాక్టర్ శశిధర్‌రెడ్డి, డాక్టర్ స్వర్ణ, డాక్టర్ దీపిక, గ్రామీణ్ మాల్ ఫౌండేషన్, రోటరీ క్లబ్, వ్యవసాయ శాఖ ప్రతినిధులు అనిల్, వీరశెట్టి, తదితరులు పాల్గొన్నారు.


ఆంధ్రజ్యోతి Mon, 03 September 2018
epaper.andhrajyothy.com/c/31833890